బీఆర్ఎస్‌లో చేరిన వారితో మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

పార్దుతండా మాజీ సర్పంచ్ బీఆర్ఎస్‌లో చేరిక

మిర్యాలగూడ, మే 12: దామరచర్ల మండలం పార్దునాయక్‌తండా మాజీ సర్పంచ్ ప్రియాంకాఅనిల్‌నాయక్ ఆదివారం మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా భాస్కర్‌రావు ఆమెకు పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం భాస్కర్‌రావు మాట్లాడుతూ కష్టపడి పనిచేసే వారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందని అన్నారు. పార్టీ బలోపేతం కృషి చేయడంతోపాటు పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపునకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

పరామర్శ

మండలంలోని అన్నారం మాజీ సర్పంచ్ అంబటి వీరారెడ్డి తల్లి లింగమ్మ ఇటీవల మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు గ్రామానికి చేరుకొని లింగమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించి వీరారెడ్డిని పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి పాల్గొన్నారు.

ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలి

- కలెక్టర్ హరిచందన

నల్లగొండ, మే 12: పార్లమెంటు ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాల ఏర్పాట్లు చేశామని.. ఓటర్లందరూ నిర్భయంగా, స్వేచ్ఛగా ఓటు వేయాలని కలెక్టర్, ఎన్నికల అధికారి దాసరి హరిచందన పిలుపునిచ్చారు. నల్లగొండ పార్లమెంట్ నియోజకర్గానికి సంబంధించి జిల్లా వ్యాప్తంగా 2,061 పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు చేసినట్లు ఆదివారం సాయంత్రం నాటికి పోలింగ్ బృందాలన్నీ సంబంధిత పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటాయని ఆమె వెల్లడించారు. నల్లగొండ ఎన్‌జీ కళాశాలలో ఏర్పాటు చేసిన పార్లమెంటు ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని ఆదివారం ఆమె సందర్శించారు. అక్కడ మెటీరియల్ పంపిణీ, పోలింగ్ కేంద్రాలకు తరలించే ఏర్పాట్లను, సిబ్బందికి భోజన, ఇతర సౌకర్యాలను తనిఖీ చేశారు. అనంతరం విలేకరులతో కలెక్టర్ మాట్లాడుతూ ఓటింగ్ శాతం పెంచేందుకు స్వీప్ కార్యక్రమాల ద్వారా ఓటర్లలో పెద్ద ఎత్తున అవగాహన చేపట్టడం జరిగిందని చెప్పారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని పోలింగ్ కేంద్రాలలో నీడ, తాగునీరు, టాయిలెట్స్ తోపాటు, మెడికల్ బృందాలను ఏర్పాటు చేసినట్లు, సెక్టోరల్ అధికారులతో పాటు, అంబులెన్స్‌లు సైతం ఏర్పాటు చేశామని చెప్పారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేసేందుకు 85 ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, వీఎస్‌టీ, వీవీటీ బృందాలు పర్యవేక్షణ చేస్తున్నాయని, ఎక్కడ ఎలాంటి ఘటన జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సి-విజిల్ ద్వారా ఇప్పటివరకు 180 ఫిర్యాదులు రాగా, వాటన్నిటిని కేవలం 55 నిమిషాలలోపే బృందాలు ఆ ప్రదేశాలకు వెళ్లి పరిష్కరించినట్లు వివరించారు. ఆమె వెంట ఆర్‌డీఓ రవికుమార్, డీఆర్డిఓ నాగిరెడ్డి ఉన్నారు.

డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కలెక్టర్ పరిశీలన

చందంపేట (దేవరకొండ) : దేవరకొండ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కలెక్టర్ దాసరి హరిచందన పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలకు వెళ్లే వాహనాలను జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. అనంతరం ఎన్నికల సిబ్బందితో మాట్లాడగా భోజనం సరిగా లేదని కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా వంటలను పరిశీలించిన కలెక్టర్ వంట ఏజెన్సీని మార్చాలని ఆదేశించారు. కాగా ఎన్నికల విధులకు హాజరు కానీ సిబ్బందిపై కేసు నమోదు చేయాలని దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు, డిప్యూటీ ఆర్ఓ నటరాజన్‌ను ఆదేశించారు. ఆమె వెంట హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, నాగేశ్వర్‌రావు, తాసీల్దార్లు సంతోషికిరణ్, శ్రీనివాసు ఉన్నారు.

విధులకు గైర్హాజరైన వారిపై కేసులు

నల్లగొండ : అనధికారికంగా ఎన్నికల విధులకు గైర్హాజరైయిన వారిపై కేసుల నమోదు చేయాలని కలెక్టర్ హరిచందన ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు పోలింగ్ విధులకు రిపోర్ట్ చేయని పీఓ, ఏపీఓ, పోలింగ్ సిబ్బందిపై కేసులు నమోదు చేయాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ప్రధానంగా నాగార్జునసాగర్, మునుగోడు, నకిరేకల్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో సిబ్బంది గైర్హాజరు కావడంతో ఆమె సీరియస్ అయ్యారు.

ఓట్ల లెక్కింపు కేంద్రం తనిఖీ

నల్లగొండ : నల్లగొండ పట్టణ సమీపంలోని అనిశెట్టి దుప్పలపల్లి వద్ద ఉన్న గోదాములో పార్లమెంటు ఎన్నికల ఓట్ల లెక్కింపునకు ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని కలెక్టర్ దాసరి చందన ఆదివారం తనిఖీ చేశారు. ఓట్ల లెక్కింపునకు ఏర్పాటు చేసే టేబుళ్లు, బారీకేడ్లు, ఏజెంట్లు బ్యారేడింగ్, భద్రత, తదితరాలను పరిశీలించారు. అంతే కాక ఓట్ల లెక్కింపునకు రెండ్రోజుల ముందు నుంచి కేంద్ర ఎన్నికల సంఘం పరి శీలకులు, రిటర్నింగ్ అధికారితో పాటు, సహాయ రిటర్నింగ్ అధికారులు అందరూ అక్కడే బస చేసేందుకు వసతి చూడాలని ఆదేశించారు. ఆమె వెంట జిల్లా రెవెన్యూ అధికారి డి.రాజ్యలక్ష్మి, డీఆర్‌డీఏ నాగిరెడ్డి, ఆర్డీఓ రవికుమార్, పంచాయతీ రాజ్ ఈఈ భూమన్న ఉన్నారు.

కొబ్బరికాయల విక్రయ హక్కుకు రేపు వేలం

నకిరేకల్, మే 12 : మండలంలోని నెల్లిబండ లింగమంతుల స్వామి జాతర సందర్భంగా టెంకాయలు విక్రయించే హక్కు పూజ సామగ్రి,తలనీలాలు సేకరించుకొను హక్కు తైబజార్, లడ్డూ మిఠాయి అమ్ముకునేందుకు హక్కు 14న గ్రామపంచాయతీ ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ యానాల యాదగిరిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేలం దేవాదాయ,ధర్మాదాయ శాఖ పర్యవేక్షణలో నిర్వహించనున్నట్లు, ఆసక్తి ఉన్న వారు పాల్గొనాలని సూచించారు.

ముదిరాజ్ విద్యార్థులకు సన్మానం

ప్రతిభ కనబర్చిన ముదిరాజ్ విద్యార్థులను సన్మానిస్తున్న సంఘం నాయకులు

చిట్యాల, మే 12 : 2023-23 విద్యా సంవత్సరంలో ఎస్ఎస్‌సీ, ఇంటర్‌లలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముదిరాజ్ విద్యార్థులకు పాండవ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు గొడుగు యాదగిరి మాట్లాడుతూ ఎస్ఎస్‌సీలో ప్రతిభ కనబరిచిన గొడుగు పూజ, ఈదు యమున, పల్లెమోని తరుణ్యనందన్‌లతోపాటు పాటు ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రతిభ చూపిన గోజు యశ్వంత్‌లను సన్మానించి, ఒక్కొక్కరికి రూ. 1,116ల నగదును అందజేసినట్లు ఆయన తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

RECRUITMENT
★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
మరిన్ని వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | తొలుపులి : 9182777638

దేవరకొండలో ఎన్నికల సామగ్రితో పోలింగ్ బూత్‌కు వెళ్తున్న ఎన్నికల సిబ్బంది

నకిరేకల్ డీఆర్సీ కేంద్రం నుంచి ఎన్నికల సామగ్రితో పోలింగ్ బూత్‌కు వెళ్తున్న సిబ్బంది

చండూరు డీఆర్సీ కేంద్రంలో సామగ్రిని పోలింగ్ సిబ్బందికి అప్పగిస్తున్న అధికారులు

పోలింగ్‌కు సర్వం సిద్ధం

- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- పోలింగ్ బూత్‌లకు చేరుకున్న సిబ్బంది
- నేడు ఉదయం 7 గంటలకు ప్రారంభం కానున్న పోలింగ్

నల్లగొండ , మే 12 : నేడు జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. నియోజకవర్గంలో 2,49,411ఓటర్లు ఉండగా 288 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆర్డీఓ రవి తెలిపారు. సిబ్బందికి సామగ్రి అందజేసేందుకు నల్లగొండలోని ఎన్‌జీ కళాశాలలో పంపిణీ కేంద్రం(డీఆర్సీ) నుంచి ఆదివారం ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల సామగ్రి పంపిణీ చేశారు.

నకిరేకల్‌లో 311 పోలింగ్ కేంద్రాలు

నకిరేకల్ : నియోజకవర్గంలో 2,53,785 ఓటర్లు ఉండగా 311 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అదనపు కలెక్టర్, నకిరేకల్ రిటర్నింగ్ అధికారి పూర్ణచంద్ర తెలిపారు. సిబ్బందికి సామగ్రి అందజేసేందుకు నకిరేకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పంపిణీ కేంద్రం(డీఆర్సీ) నుంచి ఆదివారం ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల సామగ్రిని పంపిణీ చేశారు. తాసీల్దార్ ఎస్‌కే జమీరొద్దీన్, నోడల్ అధికారులు మధుసూదన్ రెడ్డి, మేక నాగయ్య, కృష్ణ, వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

దేవరకొండలో 328 ..

చందంపేట(దేవరకొండ): పార్లమెంట్ ఎన్నికలకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా 2.62 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. దేవరకొండ బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో సిబ్బందికి ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూషన్ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ శ్రీరాములు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 328 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేయగా 1,576 మంది సిబ్బంది విధుల్లో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు.

మిర్యాలగూడలో 264

మిర్యాలగూడ : మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ బూత్‌లకు ఎన్నికల సామగ్రిని పంపిణీ చేశారు. సామాగ్రి పంపిణి ఏర్పాట్లను జనరల్ అబ్జర్వర్ ఎంఎం. సూర్యవంశీ, ఆర్డీఓ శ్రీనివాస్‌రావు పరిశీలించారు. నియోజకవర్గ పరిధిలో 264 పోలింగ్ బూత్‌లు ఉండగా వీటిలో విధులు నిర్వహించేందుకు 1,250 మంది పీఓ, ఏపీఓ, ఓపీఓలను నియమించినట్లు తెలిపారు. ఆర్డీవో వెంట తాసీల్దార్ హరిబాబు, ఆర్ఐలు రామకృష్ణ, సత్యనారాయణ సిబ్బంది ఉన్నారు.

మునుగోడులో 317

చండూరు: మునుగోడు నియోజకవర్గంలో పరిధిలో బూత్‌లకు సామగ్రి పంపిణీకి చండూరు లోని డాన్‌బోస్కో కళాశాలలో డీఆర్సీని ఏర్పాటు చేశారు. చండూరు ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, తాసీల్దార్ దశరథ అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ సిబ్బందికి సూచనలు చేశారు. నియోజవర్గంలో 2,52,648 మంది ఓటర్లు ఉండగా 317 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 10 మోడల్ పోలింగ్ కేంద్రాలు కూడా ఉన్నాయి. మొత్తం 1,268 మంది సిబ్బంది విధుల్లో పాల్గొంటున్నారు.

నాగార్జున సాగర్‌లో 306 పోలింగ్ బూత్‌లు

హాలియా : నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 2,36,195 మంది ఓటర్లు ఉండగా 306 పోలింగ్ కేంద్రాలు ఏర్పాట్లు చేసినట్లు అడిషనల్ కలెక్టర్, నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం 1,400 మంది పోలింగ్ సిబ్బందితో నియమించినట్లు చెప్పారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో లైవ్ వెబ్‌కాస్టింగ్ చేస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో 46 పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మకమైనవిగా గుర్తించగా 41 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించామని ఆయన తెలిపారు.

దేవరకొండ డీఆర్సీ కేంద్రం నుంచి పోలింగ్ బూత్‌లకు వెళ్తున్న వాహనాలను జెండా ఊపి ప్రారంభిస్తున్న కలెక్టర్ హరిచందన

మిర్యాలగూడలో పోలింగ్ సామగ్రి పంపిణీని పరిశీలిస్తున్న జనరల్ అబ్జర్వర్ సూర్యవంశీ

అడవిదేవులపల్లికి చేరిన ప్రొసీడింగ్, సహాయ ప్రొసీడింగ్ అధికారులు

తిరుమలగిరి (సాగర్) :మండలంలోని కొత్తగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఆదర్శ పోలింగ్ కేంద్రానికి చేరుకున్న సిబ్బంది

మునుగోడు : సింగారంలో సామగ్రితో పోలింగ్ కేంద్రానికి చేరుకున్న సిబ్బంది

త్రిపురారం : గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళ పోలింగ్ కేంద్రానికి వచ్చిన సిబ్బంది

కేతేపల్లిలో పోలింగ్ కేంద్రానికి సామగ్రితో వస్తున్న సిబ్బంది

నల్లగొండ ఎన్‌జీ కళాశాలలో సామగ్రిని సిద్ధం చేసుకుంటున్న సిబ్బంది

నల్లగొండ ఎన్‌జీ కళాశాల నుంచి ఎన్నికల సామగ్రితో వెళ్తున్న సిబ్బంది

నల్లగొండ ఎన్‌జీ కళాశాలలో రూట్‌ల వారీగా సిద్ధం చేసిన వాహనాలు

రైల్లో నుంచి జారిపడి యువకుడికి గాయాలు

మిర్యాలగూడ, మే 12: మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లోఆదివారం రాత్రి విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలు నుంచి జారిపడి యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఏపీలో ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు యువకుడు జనరల్ బోగీలో ప్రయాణిస్తున్నాడు. మిర్యాలగూడ రైల్వేస్టేషన్‌కు రాగానే ఒక్కసారిగా రైలు నుంచి జారిపడి ప్లాట్‌ఫామ్ పండడంతో రెండు కాళ్లు తెగి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర రక్తస్రావం కావడంతో యువకుడు అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. రైల్వే పోలీసులు 108లో యువకుడిని మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. యువకుడి వివరాలు తెలియరాలేదని రైల్వే ఎస్ఐ పవన్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

గాయపడిన యువకుడిని దవాఖానకు తీసుకెళ్తున్న 108 సిబ్బంది

23 లీటర్ల సారా పట్టివేత.. రెండు బైక్‌ల స్వాధీనం

దామరచర్ల, మే 12: అక్రమంగా తరలిస్తున్న 23 లీటర్ల సారాను పట్టుకొని రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్స్‌జ్ సీఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలల్లో భాగంగా మండలంలోని కల్లేపల్లి వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా త్రిపురారం మండలం లోక్యాతండాకు చెందిన ధనావత్ నాగ, ధనావత్ జాఫర్ బైక్‌లపై సారా తీసుకొని కల్లేపల్లి బంగారుమైసమ్మ ఆలయం వద్ద అమ్మకానికి తీసుకొస్తుండగా పట్టుకొన్నట్లు చెప్పారు. ఇద్దరిని అరెస్ట్ చేసి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

అర్ధాకలితో అలమటించిన అధికారులు

- నకిరేకల్ డీఆర్సీలో నాసిరకం భోజనం పెట్టారని అసహనం
- మజ్జిగతోనే సరిపెట్టుకున్న పీఓ, ఏపీఓలు

నకిరేకల్, మే 12 : లోక్ సభ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సామగ్రి పంపిణీకి నకిరేకల్ నియోజకవర్గకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పంపిణీ కేంద్రం(డీఆర్సీ) ఏర్పాటు చేశారు. సోమవారం పోలింగ్ నిర్వహణ కోసం ఆదివారం ఇక్కడి నుంచి ఈవీఎంలు, పోలింగ్ సిబ్బందిని తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. అసెంబ్లీ నియోజకవర్గంలోని 1,470 మంది సిబ్బంది విధుల్లో హాజరు కావాల్సి ఉంది. విధుల్లో భాగంగా డీఆర్సీ వద్ద మధ్యాహ్నం భోజనం చేసి తమకు కేటాయించిన స్థానాలకు ఈవీఎంలతో వెళ్లాల్సి ఉంది. మధ్యాహ్నం భోజనంలో ఉడికీ ఉడకని అన్నం, నీళ్ల చారు, నీళ్ల సాంబారు, ఉప్పు సప్పిడి కూరలు, పల్చని మజ్జిగతో నాసిరకంగా పెట్టారంటూ ఎన్నికల సిబ్బంది అసహనం వ్యక్తం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గుడ్డుతో పాటు నాణ్యమైన భోజనం పెట్టి పంపించారని, ఈసారి ఎండలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నామని, కనీసం భోజనమైనా సరిగా పెట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాము భోజనం చేయలేక అర్ధాకలితో అలమటిస్తున్నామని, తమకు ఇలాంటి భోజనం పెడితే ఎండలకు ఎలా తట్టుకుంటామని ప్రశ్నిస్తున్నారు. కొందరు భోజనం చేయలేక మజ్జిగతోనే సరిపెట్టుకుంటున్నామంటూ డీఆర్సీ నుంచి సామాగ్రితో వెనుదిరిగారు. ఈ విషయమై నకిరేకల్ ఎన్నికల ఖర్చుల ఇన్‌చార్జి యశ్వంత్‌ను వివరణ కోరగా నాసిరకం భోజనం ఎవరు పెట్టారు? అలా ఎవరైనా పెట్టారంటే వారు స్టేజీ దగ్గరికి వచ్చి చెప్పమనండి..వాళ్లతో మేం మాట్లాడతామని చెప్పారు. శిక్షణాలో గతంలోనే లంచ్ విషయంలో అధికారులు ఆందోళన చేసిన సంగతి మరువకముందే మళ్లీ లంచ్ విషయంలో నాసిరకం భోజనం పెట్టారంటూ అధికారులు అసహనం వ్యక్తం చేయడం గమనార్హం. కలెక్టర్ పదే పదే హెచ్చరిస్తున్నా ఇలాంటి సంఘటనలు పునరావృతం అవడమేంటని పలువురు చర్చించుకుంటున్నారు.

'ఓటింగ్ శాతం పెంచి చరిత్ర సృష్టించాలి '

విలేకరులతో మాట్లాడుతున్న కేశవులు

నల్లగొండ రూరల్, మే 12 : లోక్‌సభ ఎన్నికల్లో ఓటర్ల చైతన్యం ప్రదర్శించి ఓటింగ్ శాతం పెంచి చరిత్ర సృష్టించాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ బొమ్మరబోయిన కేశవులు అన్నారు. నల్లగొండ పీఆర్టీయూ భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువైందని ప్రతి ఒక్కరూ ఓటు వినియోగించుకోవాలన్నారు. సమావేశంలో రామలింగం, లుక్మాన్, అలీ, డాక్టర్ లక్ష్మల్ల మధు, వేముల సైదులు పాల్గొన్నారు.

ఆటోను ఢీ కొట్టిన లారీ

- హెడ్ కానిస్టేబుల్‌తో పాటు మహిళా దుర్మరణం

ప్రమాదంలో బోల్తా కొట్టిన ఆటో

పెద్దఅడిశర్లపల్లి మే 12 : మండలంలో కోదాడ -జడ్చర్ల జాతీయ రహదారి పై అంగడిపేట స్టేజీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా మరో ఆరుగురికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం అర్ధరాత్రి హైదరాబాద్ నుంచి మాచర్ల వైపు వెళ్తున్న ఆటో ను గుడిపల్లి పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్‌కానిస్టేబుల్ మరియదాస్ విధి నిర్వహణలో భాగంగా పెట్రోల్ బంక్ వద్ద ఆటో ఆపి మాట్లాడుతున్నాడు. ఈ క్రమంలో వెనుక నుంచి లారీ ఆటోనుబలంగా ఢీ కొట్టింది. దాంతో ఆటో ముందు నిల్చొన్న మరియదాస్(51) అక్కడి కక్కడే మృతి చెందగా ఆటోలో ప్రయానిస్తున్న మరో ఎనిమిది మందికి గాయాలయ్యాయి. వీరు ప్రకాశం జిల్లా ప్రగలపాడుకు చెందిన వారు కాగా ఓటింగ్ కోసం హైదరాబాద్ నుంచి ఆంధ్రాకు బయల్దేరరారు. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న పెద్ద అంజమ్మ (50) హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మృతి చెందగా అరుణ, తిరుపతమ్మ, సాత్విక్, హేమంత్, జశ్వంత్‌కు గాయాలయ్యాయి. గాయపడిన వారిని 108లో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరియదాస్‌కు దేవరకొండ లో పోస్టుమార్టం నిర్వహించి స్వగ్రామం సాగర్‌కు తరలించారు. మరియదాస్ మృతి కి దేవరకొండ డీఎస్పీ గిరిబాబు, కొండమల్లేపల్లి సీఐ ధనుంజయ్, ఎస్ఐ నర్సింహులు గుడిపల్లి పోలీసులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

మరియదాస్(ఫైల్)

ఘనంగా మదర్స్ డే

నల్లగొండ రూరల్, మే 12 : అంతర్జాతీయ మాతృ దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవీ సినీయర్ సిటిజన్ కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో మాతృమూర్తులకు పాద పూజ నిర్వహించారు. అలాగే వీధి వ్యాపారులకు గొడుగు పంపిణీ, పేద మహిళలకు చీరెలు, మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ సీనియర్ సిటిజన్ కపుల్స్ అధ్యక్షుడు గజవెల్లి సత్తయ్య, కార్యదర్శి బిక్కుమళ్ల రవీందర్, కోశాధికారి గజవెల్లి యాదయ్య, జనాబాయి యాదయ్య, సత్తయ్య, ప్రసన్న కృష్ణయ్య అందాలు, రత్నమాల, సాంబమూర్తి, వరలక్ష్మి, వెంకటరమణ, వేణు, ఇందిరా, లావణ్య, నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

గజవెల్లి సావిత్రమ్మను సన్మానిస్తున్న వాసవీ సినీయర్ సిటిజన్ క్లబ్ సభ్యులు